TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 03 మంగళవారం, జనవరి 27, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# రిపబ్లిక్ డే:

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



**కర్తవ్య పథక్:** దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్?కు బయలు దేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రు లు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు. శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్? శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకాం ులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు వీ×-17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్?లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చిత ంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టు కున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి.

## ధరణి అవకతవకలపై

## రాష్ట్రవ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై రాష్ట్రవ్యాప్తంగా మిగతా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కేరళ కేంద్రంగా పనిచేసే సంస్థతో ఇప్పటికే.. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఆ ఆడిట్ పూర్తైందని.. ఆ నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు. కాగా, పేదలకు చెందిన ఇంచు భూమి కూడా అక్రమార్కులకు దక్కకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆదివారం (జనవరి 25) ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి ఈ మేరకు వివరాలు వెల్లడించారు. రైతులకు భూధార్. మరోవైపు, ప్రతి రైతుకు భూధార్ ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకు భద్రత కల్పించేందుకు.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 5,500 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లు నిష్పక్షపాతంగా భూ సర్వేలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కాగా, భూ భారతి స్కీమ్ కింద, రోవర్ టెక్నాలజీని ఉపయోగించి భూమి కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. అందుకోసం సర్వేయర్లకు ఆధునికమైన రోవర్స్ సామగ్రి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. కాగా, నక్షా లేని 5 గ్రామాల్లో పైలట్ ఇప్పటికే సర్వే నిర్వహించామని, ఇందులో ఖమ్మం జిల్లాలోని ములుగుమాడు కూడా ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలులేని 413 గ్రామాల్లో మొదటి విడత సర్వే చేస్తామన్నారు. ఈ భూ సర్వేను విడతలవారీగా పూర్తిచేస్తామని.. భూముల మ్యాప్‌తో పాటు భూధార్ నంబర్లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్లు ఉపయోగపడతారని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్?కు మాత్రమే పరిమితం చేయకుండా డీసెంట్రలైజ్ చేశామన్నారు మంత్రి. ఇలా చేయడం వల్ల చాలా వరకు సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని మంత్రి చెప్పారు. అయితే భూభారతి రిజిస్ట్రేషన్లలో భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలను మంత్రి ఖండించారు. రూ. 1000 - రూ. 15000 కోట్ల స్కామ్ ఆరోపణలు అసత్యం అని చెప్పారు. ధరణి అక్రమార్కుల పై కొరడా. ధరణి వ్యవస్థలో అవకతవకల కారణంగా రిజిస్ట్రేషన్ లో రూ. 3.90 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి చెప్పుకొ చ్చారు. అక్రమాలకు వారిపై కేసులు నమోదు చేసి.. సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే

## ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్ :** మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ-2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అమర జవాన్లకు గవర్నర్, సైనికాధికారులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల దృష్ట్యా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : గవర్నర్ గ్లోబల్ స్కిల్‌హబ్‌గా తెలంగాణ : ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్, ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉందన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా విభజించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చామని, ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు 62 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని వివరించారు. భూ వివాదాలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తెచ్చినట్లుగా గవర్నర్ వివరించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యానికి బోనస్?గా రైతులకు రూ. 1,780 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. సన్నవడ్లపై క్వింటాల్?కు రూ. 500 చొప్పున బోనస్‌ను చెల్లిస్తున్నామన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గతేడాది నిర్వహించిన బతుక మ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కిందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న గవర్నర్, మేడారం అభివృద్ధి కోసం రూ. 251 కోట్లు కేటాయించామన్నారు.

## మహిళా అధికారులపై చిన్నచూపు ఎందుకు



**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆదివారం జరిగిన మీడియా సమావేశం లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థా యిలో విమర్శలు గుప్పించారు. సింగ రేణి టెండర్ల వ్యవహారంలో రెండు పార్టీలు పరోక్షంగా ఒక్కటయ్యాయని, రాష్ట్రంలో ఒక కొత్త తరహా రాజకీయ ట్రెండ్ నడుస్తోందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నైనీ బొగ్గు బ్లాకు టెండర్లలో భారీ అవకతవకలు జరుగు తున్నాయని ఆమె మండిపడ్డారు. ఈ టెండర్ల వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉందని, "మెగా కృష్ణారెడ్డి" అనే కాంట్రాక్టర్?కు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ ప్రయత్నాలు జరుగుతు న్నాయని కవిత ఆరోపించారు. అందరి దృష్టిని సృజన్ రెడ్డి వైపు మళ్లించి, అసలైన(మెగా కృష్ణారెడ్డిని) కాపాడటానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు.

## వారందరూ దేశానికి గట్టి పునాదులు వేశారు



**హైదరాబాద్, జనవరి 26:** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం ౧ రాజ్యాంగాన్ని అంబేడ్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని

## బొంద పెట్టాలి



**హైదరాబాద్, జనవరి 26:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్?లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్?ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారుమహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్?మంటూ రైతుల అకౌంట్?లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**హైదరాబాద్, జనవరి 26 :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్?కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి.

## తిరుపతి, శుభాన్షు శుక్లాకు అశోక చక్ర ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 26:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారుఅంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సి యమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్?లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి(బి.వి.ఎస్.ఎన్.మూర్తి) పాల్వంచ:** పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలోని శ్రీ చైతన్య పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. వారు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు,నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో జనవరి 26 ఒక అత్యంత ముఖ్యమైన రోజని కొనియాడారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశం సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని గుర్తుచేశారు. ఈ రోజు మన సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎ.జి.యం. జయప్రకాష్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశం పరిపూర్ణ గణతంత్ర రాజ్యంగా మారిన ఈ చారిత్రాత్మక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.పి.టి ఇన్?ఛార్జ్ బండారు శిరీషా, ఇతర ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జోరుగా ఇందిరమ్మ చీరల పంపిణీ



**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణ పల్లి జిల్లా** మక్తల్ నియోజకవర్గం మక్తల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ చీరల పంపిణీ జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 16 వార్డులకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు కమిషనర్ శ్రీరాములుతో పాటు అధికారులు, మహిళా సంఘాల సిబ్బంది, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గతంలో బతుకమ్మ చీరల పేరిట నాసిరకమైన చీరలు పంపిణీ చేశారని, వాటిని పంటలు కాపాడుకునేందుకు రైతులు ఉపయోగించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి.. మహిళలకు అత్యంత నాణ్యమైన చీరలు అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ చీరలను పూర్తి నాణ్యతతో అందిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు అన్ని రకాల రాయితీలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన ఉద్యమకారులు




**మన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ నియోజకవర్గం.కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గత పాలకుల చేతిలో ఉద్యమకారులకు దక్కని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లి శిక్షలు అనుభవించిన ఉద్యమకారులకు గత పాలకులు విస్మరించారని సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వలేదని తెలంగాణ ఉద్యమకారుడు దివంగత ముఖీద్ కుమారుడు మునీర్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా గారి ఆధ్వర్యంలో మక్తల్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీహరి అన్నగారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తనతో పాటు ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసి అవమానాలు శిక్షలు అనుభవించిన నిజమైన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పటికీ అర్థాకలతో అలమటిస్తున్నారని ఏమాత్రం ఉద్యమాలు చేయని వారు పదవులు అనుభవించి కోట్లకు పరిగెత్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శ్రీనివాసులు, రాయచూర్ పరమేష్, తులసిరాజు యాదవ్, ముఖ్య నాయకులు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉద్యమకారులు సలీమా బేగం, అబ్దుల్ మునీర్, సలీం, అలీమ్, ఫరీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# యువ స్విమ్మర్లకు ఘన సత్కారం

**- అబ్దుర్ రెహమాన్, అబ్దుల్ నజీర్లకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డులు.**





**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్:**
స్విమ్మింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన యువ స్విమ్మర్లు ముహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్, అబ్దుల్ నజీర్లు సంగారెడ్డి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ విజేతలకు అవార్డులు అందజేశారు. జిల్లా కలెక్టర్ సహకారంతో స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి జరగడంతో పాటు, జిల్లా అధికారి డివైఎస్ఓ అఖిలేష్ రెడ్డి ప్రోత్సాహం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని స్విమ్మింగ్ ఇన్చార్జ్ శేషు కుమార్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన స్విమ్మర్స్ కు సంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అని విధాల సహకరిస్తున్న జిల్లా యంత్రాంగానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.డి వై ఎస్ ఓ అఖిలేష్ రెడ్డి విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఏ సిబ్బంది దీపిక, స్నేహలత, పవన్ కళ్యాణ్, స్విమ్మింగ్ పూల్ సిబ్బంది పవన్, కృష్ణ, కుమార్ పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# పాల్వంచ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి (బి.వి.ఎస్.ఎన్. మూర్తి) పాల్వంచ:** పాల్వంచ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాపూజీ నగర్ లోని మహాత్మా గాంధీ ఫౌండేషన్ మహాత్మా గాంధీ విగ్రహము వద్ద జండా ఆవిష్కరణ మరియు ఇందిరా కాలనీ లోని చిన్న శిశుమందిర్ యందు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ చే జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్స్,చాక్లెట్స్, పెన్సిల్స్,పెన్స్ పంపిణీ చేశారు.మరియు వర్తక సంఘం భవనం నందు కూడా జెండా ఆవిష్కరణ ల కార్యక్రమం వర్తక సంఘం కన్వీనర్ పాల్వంచ మహాసభ ఆర్యవైశ్య అధ్యక్షులు చలవాది ప్రకాష్ చే జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు అనితెలియజేశారు. శాస్త్రీ విగ్రహం వద్ద వర్తక సంఘం ప్రెసిడెంట్ పెండ్యాల కృష్ణ,మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య మహాసభ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల రోజాలక్ష్మి,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద సంకరమ,పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద సంకసర్వేష్ ల చే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జూపల్లి దుర్గాప్రసాద్,గూడెపు శ్రీనివాస్,బచ్చు శ్రీనివాస్,పెండ్యాల శ్రీనివాస్(శ్రీకృష్ణ సూపర్ మార్కెట్పెండ్యాలసతీష్, శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు నాగజ్యోతి, కొప్పరపు రాము, అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్వి గుబ్బదుర్గ,సంక సర్వేష్,దారా శంకర్, ఉప్పల వెంకటేశ్వర్లు, తాటికొండ సురేష్, నెమలిపురి ఉప్పలయ్య,దారా నరసింహా రావు, కొప్పరపు వీరబాబు, సాయి లిఖిత్, నాగమళ్ళ కోటి,ఆడెపు నాగరాజు, వంకదారు రామలింగేశ్వరరావు,సంక రమ,పెండ్యాల రోజాలక్ష్మి, వారణాసి ధనలక్ష్మి, దారమాధవి ,వంకదార ఇందిరా,పద్మజ మొదలైనవారుపాల్గొన్నార

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి




**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ జనవరి 26:**
శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే , డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి , శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం ఉపాధ్యక్షురాలు చందానగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధు రఘునాథ్ రెడ్డి గారు,బీజేపీ రాష్ట్ర నాయకులు కసి రెడ్డి భాస్కర్ రెడ్డి గారు మరియు జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలానికి ప్రతీకగా మనం నేడు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి మరియు మహానుభావుల కష్టానికి ఫలితమే మనము నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛావాయులు స్వేచ్ఛ స్వాతంత్రాలు అని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి భారతీయునికి బాధ్యతలను, హక్కులను కల్పిస్తుంది, ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి స్వేచ్ఛను భారతదేశం భారత రాజ్యాంగం తమ ప్రజలకు కల్పిస్తుందని అన్నారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జి.హెచ్.ఎం.సి అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో షేక్ జాకీర్ హుస్సేన్

**యువ న్యాయవాదుల అండతో దూసుకుపోతున్న మాజీ అధ్యక్షుడు**




**హైదరాబాద్ మన మహతి న్యూస్ జనవరి 26:**
:తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ – 2026 ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 149 తో పోటీ చేస్తున్న కూకట్?పల్లి కోర్టు మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ కు మద్దతుగా ఆదివారం రాత్రి టోలిచౌకిలోని మెజెస్టిక్ గార్డెన్ ఫంక్షన్ ప్లాజాలో భారీ "ఇంటరాక్షన్ మీట్" నిర్వహించారు.సీనియర్ న్యాయవాదులు అడ్వకేట్ ఎండీ ఖాసిం రాజీ, అడ్వకేట్ ఎండీ ఖలీల్ పాషా, అడ్వకేట్ సైపుల్లా షరీఫ్, మరియు అడ్వకేట్ సయ్యద్ అష్రఫ్ ఘోరీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం స్పాన్సర్ చేశారు. కూకట్?పల్లి మైనారిటీ ముస్లిం న్యాయవాదులు మరియు ముహమ్మద్ ఉమర్ ఫరూక్ "అడ్వకేట్, కూకట్?పల్లి బార్ అసోసియేషన్"ఈ సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఖవ్వాలీ కార్యక్రమం మరియు విందులో వందలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన వక్తలు షేక్ జాకీర్ హుస్సేన్ సేవలను కొనియాడారు. కూకట్పల్లి బార్ అసోసియేషన్ సెక్రటరీగా, వైస్ ప్రెసిడెంట్గా మరియు ప్రెసిడెంట్?గా పనిచేసిన అపార అనుభవం ఆయనకు ఉంది.ముఖ్యంగా యువ న్యాయవాదులకు ఏ కష్టం వచ్చినా 24/7 అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకుడిగా ఆయనకు పేరుంది. కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయే లౌకికవాదిగా, అందరి శ్రేయస్సు కోరే వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కూకట్పల్లి బార్ అసోసియేషన్ నుండి బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఏకైక అభ్యర్థిగా జాకీర్ హుస్సేన్ నిలిచారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న పోరాటాన్ని గుర్తించి, మొదటి ప్రాధాన్యత ఓటును ఆయనకే వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీనియర్ న్యాయవాదులు మరియు మద్దతుదారులు కోరారు.

# నాగారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- మాజీ కౌన్సిలర్ సుమిత్రా సురేష్ ఆధ్వర్యంలో కాలనీల్లో ఉత్సాహభరిత కార్యక్రమాలు**





**మన మహతి / మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం జనవరి 26 ప్రతినిధి** నాగారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ వార్డు నాగారంలో గల శివశక్తి కాలనీ, నల్లపోచమ్మ కాలనీ, గోపికృష్ణ కాలనీల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ శ్రీమతి సుమిత్రా సురేష్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, పాలకవర్గ సభ్యుల సహకారంతో ఈ వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, భారత రాజ్యాంగ విలువలు, దేశభక్తి ప్రాముఖ్యతపై ప్రసంగాలు నిర్వహించారు. కాలనీ వాసుల విస్తృత పాల్గొనడం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శివశక్తి కాలనీ అధ్యక్షులు రోషి రెడ్డి మరియు వారి పాలకవర్గ సభ్యులు, నల్లపోచమ్మ కాలనీ అధ్యక్షులు నరసింహా , కొమరయ్య , శ్రీలక్ష్మీ తదితర పాలకవర్గ సభ్యులు, గోపికృష్ణ కాలనీ అధ్యక్షులు కొమరయ్య , శ్రీనివాస చారి , శ్రీనివాస్ యాదవ్ , సందీప్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 9 వ వార్డులో 6 సిసి రోడ్లకు శంకుస్థాన చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.







**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్:సంగారెడ్డి పట్టణం లోని 9** వ వార్డు లో ఆరు సిసి రోడ్డు పనులకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ నాయకుడు, 9 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్రీశైలం యాదవ్ స్వంత నిధులతో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టారు. 9 వ వార్డులో ని ఆరు చోట్ల సి సి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్‌కిషన్, కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో రూ. 40 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా!

- సర్వే నంబర్ 291లో రెచ్చిపోతున్న భూమాఫియా
- యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, భారీ కాంపౌండ్ వాల్స్
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న స్థానికులు







**మన మహతి న్యూస్ / మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, జనవరి 26** మేడ్చల్ జిల్లా కీసర రెవెన్యూ పరిధిలోని నాగారంలో భూమాఫియా ఆగడాలు మిన్నంటుతున్నాయి. నాగారం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న అత్యంత ఖరీదైన సర్వే నంబర్ 291 లోని ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. సుమారు 40 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కులు యథేచ్ఛగా ఆక్రమిస్తూ, భారీ కాంపౌండ్ వాల్స్‌తో పాటు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. అధికారుల చర్యలు నామమాత్రమేనా? ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఈ ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గతంలో మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు పలుమార్లు అక్రమ నిర్మాణాలను తొలగించినప్పటికీ, కబ్జాదారులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. అధికారులు వెళ్లిన కొద్ది రోజుల్లోనే మళ్లీ పనులు ప్రారంభించి భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కబ్జాదారులకు వరంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్: ప్రజావసరాలకు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఉపయోగించాల్సిన ఈ భూమి అన్యాక్రాంతం అవుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కోరుతున్నారు. అలాగే, సదరు స్థలంలో ప్రభుత్వ భూమి అని తెలిసేలా బోర్డును ఏర్పాటు చేయాలని, కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మన మహతి న్యూస్ జనవరి 26 ప్రతినిధి:-** కలెక్టరేట్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలుజాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి,.పోలీసుల గౌరవ వందనం, అరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉంతదని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు.
సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్ పేట్ లోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మల్కాజిగిరి డిసిపి సిహెచ్. శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి కలెక్టర్ తెలియజేసారు. జిల్లాను అన్నిరంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి లో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన





వేడుకలను పురస్కంచుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేసారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, కలెక్టరేట్ ఏఓ సుజాత, విద్యార్థులు తదితరులు...

# ఘనంగా ఏకశిల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థులు చదువే సర్వస్వంగా శ్రమించాలి.



**హనుమకొండ జిల్లా మన మహతి న్యూస్ ప్రతినిధి:**
-పి. ప్రశాంత్ రెడ్డి , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ – ఖాజీపేట్ ఏకశిల టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు పెంబర్తి క్రాస్ రోడ్, ఏకశిలా టెక్నో స్కూల్, హసన్పర్తి నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పి. ప్రశాంత్ రెడ్డి , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ –ఖాజీపేట్ హాజరైనారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు .కశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మన జీవితం ఎక్కడ మొదలైంది అనేది ముఖ్యం కాదని, మన జీవితం ఎంత ఉన్నత స్థాయిలో నిలిచింది అనేది ముఖ్యమని, అందరి జీవితాలు ఒకేలా







మొదలైతాయని కానీ ఎవరైతే కృషి, పట్టుదల తో ముందుకు వెళ్తారో వారే విజేతలు అవుతారని తెలిపారు. కష్టపడి మీరుఅనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడమే గెలుపు కాదని, ఆ గెలుపు ఓ నలుగురికి ఉపయోగపడినప్పుడు అదే అసలైన విజయం అని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ముఖ్య అతిధి పి. ప్రశాంత్ రెడ్డి , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ –ఖాజీపేట్ మాట్లాడుతు విద్యార్థులు చదువే సర్వసంగా శ్రమించాలి అని, విద్యార్థులందరూ అందరిలాగా కాక కొత్తగా సృజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో మనం ఎవరిని తక్కువ చేయలేమని అందరూ తమకు సమవుజ్జీలు గానే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లో తాము ఎంచుకున్న గమ్యాన్ని చేరుకునే వరకు అలసత్వాన్ని ప్రదర్శించరాదని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా తమ తమ తల్లిదండ్రులు కన్న కలలను సహకారం చేయడానికి పట్టుదలతో కృషితో ముందుకెళ్లాలని తెలిపారు. బాల్యం చాలా అమూల్యమైనదని , మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి భారత పౌరుడిగా దేశానికి సేవ చేసే దిశగా అడుగులు వేయాలని హితవు పలికారు. సమాజం నీకేమిచ్చిందని కాదు సమాజానికి నువ్వేం చేసావని ఆలోచన దృక్పథం పెంపొందించుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ గౌరు సువిజ తిరుపతి రెడ్డి , గౌరు రిశ్విక్ రెడ్డి, ECG-Chairman & Founder G. శివప్రసాద్ , వైస్ ప్రిన్సిపల్ స్వర్ణ రాజ్, అకాడమిక్ ఇంచార్జ్ రాంప్రసాద్ పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# మక్తల్ పెన్షనర్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

**మన మహతి న్యూస్ ప్రతినిధి** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.26 జనవరి, 77వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా మక్తల్ పెన్షనర్స్ సంగం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బి.గోపాలం శ్రీ శ్రీ సత్యసాయి మందిరం వెలుపల రోడ్డు ప్రక్కన జాతీయ జెండా ఎగరవేసి , బి.గోపాలం మాట్లాడుతూ ప్రజలందరూ రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ దేయంగా నడుచుకోవాలని తెలుపుతూ, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వము విశ్రాంత ఉద్యోగులకు రావలసిన, వారు దాచుకున్న బెనిఫిట్స్ ఇవ్వకుండా కాలయాపన చేయడం మూలంగా గత సంవత్సరం 42 మంది విశ్రాంత ఉద్యోగులు చనిపోయారని ,వారి కుటుంబాలు రోడ్డు పాలు కావడం జరిగిందని ఇది చాలా దారుణమని ,విశ్రాంత ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలను, కొత్త పిఆర్సిని, ఉచిత వైద్య సేవలను వెంటనే అందించాలని ,గత పది సంవత్సరాలుగా మక్తల్ ఎస్ టి ఓ పరిధిలోని 472 మంది విశ్రాంత ఉద్యోగులు, వారికి గల సమస్యలను చర్చించుకోవడానికి సమావేశ భవన



నిర్మాణం కొరకు రెండు వందల గజాలు ప్రభుత్వ స్థలాన్ని ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ ను, ప్రజా ప్రతినిధులను ఎన్నిసార్లు వేడుకున్న స్పందన కరువైందని, ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించలేదని, విశ్రాంత ఉద్యోగులు 30 నుండి 40 సంవత్సరాలు వారు ఉపాధ్యాయులుగా ,అనేక ఇతర సంస్థల్లో విధులు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి సేవలందించా రని , అందరూ 70 సంవత్సరాలు పైబడిన వారిని ,వారిని ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వము మానవతా దృక్పథంతో ఆలోచించి స్థలాన్ని కేటాయించాలని,విశ్రాంత ఉద్యోగులు రోడ్డు పక్కన జాతీయ జెండాను ఎగర వేసుకోవడం, వారిని రోడ్డు పాలు చెయ్యడము ప్రభుత్వానికి తగునా, ఇది చాలా శోచనీయమని, ప్రభుత్వము వెంటనే విశ్రాంత ఉద్యోగులకు స్థలాన్ని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్, కోశాధికారి సిద్ధి లింగయ్య, సూర్య ప్రకాష్, వెంకట్ రెడ్డి, జనార్ధన్, నాగప్ప, తులసప్ప, సిద్ధిరాములు ,మల్లికార్జున్, కిష్టయ్య గౌడ్, దేవన్న, సయ్యద్ మౌలానా, రాములు, తిప్పారెడ్డి ,సత్యనారాయణ, 50 మంది సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**77 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మరియు అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ....ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి అని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు. స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడింది అని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుంది అని తెలిపారు. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొకసారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని, జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

# యం యల్ సీ ల 24 గంటల ధర్నాకు తపస్ జిల్లా శాఖ మద్దతు

**మన మహతి న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఏ వీ యన్ రెడ్డి, మల్క కొమరయ్యలు మరియు గ్రాడ్యుయేట్ ఎం యల్ సీ అంజిరెడ్డి లు మంగళ వారం నిర్వహించనున్న 24 గంటల నిరవధిక ధర్నాకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్ తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల మరియు విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల అన్ని రకాల పెండింగ్ బిల్లుల విడుదల కొరకు మరియు పీ ఆర్ సీ అమలు కొరకు ముగ్గురు యం యల్ సీలు జనవరి 27వ తేది మంగళ వారం ఉదయం 10 గం. ల నుండి హైద్రాబాద్ లో 24 గంటల నిరవధిక ధర్నాను నిర్వహించనున్నారని, ఇట్టి ధర్నాకు తపస్, నారాయణపేట జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు తెలిపారు.



# 35 వార్డులో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి 50 మంది చేరిక.



**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి పట్టణం లోని 35 వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన 50 మంది కార్యకర్తలు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి యాదగిరి, జగన్, ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాలలో టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, శ్రీశైలం, తులసి, చిత్తారీ యాదగిరి, జగన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్టాగ్రామ్ పోస్ట్ కు వెంటనే స్పందించి, నిండు ప్రాణాన్ని కాపాడిన హద్నూర్ ఎస్ఐ సుజిత్




**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్:** వివరాలలోనికి వెళితే సంగారెడ్డి జిల్లా హద్నూర్ మండలానికి చెందిన పాలిటెక్నిక్ పూర్తి చేసిన అమ్మాయి లవ్ ఫెయిల్యూర్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయగా జిల్లా సోషల్ మీడియా ను హ్యాండిల్ చేస్తున్న సిబ్బంది హద్నూర్ ఎస్ఐ కీ సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ఎస్ఐ తన సిబ్బందితో కలిసి వ్యసాయ పొలాలలో ఉన్న లొకేషన్ కు చేరుకొని అమ్మాయికి నచ్చచెప్పి ఆత్మహత్యకు పాల్పడటం సరికాదని, ప్రేమ విఫలమైనంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లు కాదని ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని తెలిపి, అమ్మాయిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.ఇట్టి విషయంలో అమ్మాయి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముడుమాల.గ్రామంలో.ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం కృష్ణ. మండలం.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిఈ సందర్భంగా విద్యార్థులు వేకువ జామున గ్రామ పురవీధుల గుండా జాతీయ నాయకుల నామ స్మరణతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ పతాక ఆవిష్కరణ చేసి ప్రసంగించారు.తదుపరి విద్యార్థులు చక్కగా తెలుగులో, ఆంగ్లములో ఉపన్యసించి అందరిని ఆకట్టుకున్నారు.అదేవిధంగా దేశ భక్తి గీతాలతో అలరించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మరియు వార్డు సభ్యులు తాయప్ప గౌడ్ ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు(192), మిఠాయిలు(300) అందజేశారు. ఉప సర్పంచ్ తనయుడు జి



వెంకటేశ్ పాఠశాల సిబ్బందికి కొత్త బట్టలు బహుకరిశీచారు.వారికి పాఠశాల తరుపున ధన్యవాదాలుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై జనార్దనరెడ్డి,సర్పంచ్ కే బాలరాజు,చైర్మన్ సాదు జయమ్మ, ఉప సర్పంచ్ జి రంగమ్మ వార్డ్ సభ్యులు తాయప్పగౌడ్,ఆంజనేయులు,చెన్నయ్య,వెంకటప్ప, మారెప్ప,బస్వరాజు,రాజకీయ పార్టీ నాయకులు దండు రాఘవేంద్ర,వాకిటి భీమ శంకర్, కాద్రగ తమ్మప్ప,గడుగు వెంకటేష్,బస్వరాజు,గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు, యువకులు,మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు







**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్ :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. గడిచిన 76 సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే, దేశవ్యాప్తంగా ఏర్పడిన భౌగోళిక--రాజకీయ పరిస్థితులు, అంతర్గత భద్రతా సవాళ్ల మధ్య కూడా దేశంలో శాంతి భద్రతలు నిలకడగా కొనసాగుతున్నాయని అన్నారు. దీనికి ప్రధాన కారణం భారత రాజ్యాంగం ద్వారా నిర్మితమైన వ్యవస్థతో పాటు, దేశ ప్రజల క్రమశిక్షణ, ఐక్యత, బాధ్యతాయుతమైన భాగస్వామ్యమే అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథంలో పొందుపరిచిన నియమావళి ఆధారంగానే నేడు కుల, మత భేదాలకు అతీతంగా కేవలం విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాలు పొందగలుగుతున్నామని తెలిపారు. పూర్వకాలంలో రాజులు, వారి తరతరాలు పాలన సాగించిన పరిస్థితులు ఉండేవని, అయితే రాజ్యాంగం అమలులోకి వచ్చిన అనంతరం రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ ఏర్పడటంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కల్పించిన ఓటు హక్కు ద్వారా ప్రజల చేత, ప్రజల కొరకు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. దేశంలో ఎన్నో కులాలు, మతాలు ఉన్నప్పటికీ మనమంతా ప్రశాంతంగా, ఐక్యతతో జీవించగలగుతున్నామంటే, అందుకు ప్రధాన కారణం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలేనని అన్నారు.గత ఒక సంవత్సరం కాలంలో తెలంగాణ పోలీసు శాఖకు అనేక సవాళ్లతో కూడిన సంఘటనాత్మక సంవత్సరం గడిచిందని, అదే విధంగా సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ కూడా స్థానిక సంస్థల ఎన్నికలు, వివిధ విపత్తులు, ఇతర అనూహ్య పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, అన్ని సందర్భాల్లోనూ విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఇలాంటి సందర్భాల్లో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, రాబోయే సంవత్సరంలో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని కోరుతూ, మీ అందరి సమన్వయం, సహకారంతో తెలంగాణ పోలీసు శాఖను దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా తీర్చిదిద్దడంతో పాటు, శాంతియుతమైన మరియు సురక్షితమైన సమాజాన్ని నిర్మించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్. రఘునందన్ రావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్,ఎ కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఆర్ఐలు రాజశేఖర్, డానియల్, శ్రీనివాస్, సూపరింటెండెంట్లు అశోక్, అలాగే విభాగాలకు చెందిన పో సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వామిత్ర చౌహాన్ విశేష సేవలకు అపూర్వ గౌరవం

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్?తో నిరంతరం మొక్కలు నాటుతూ వరల్డ్ రికార్డ్ సాధించిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్?కు అపూర్వ గౌరవం దక్కింది. కేవలం ఆరున్నర సంవత్సరాల వయసులోనే వరుసగా మూడోసారి గణతంత్ర దినోత్సవ వేడుకలో హ్యాట్రిక్ అవార్డు అందుకోవడం విశేషం. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విశ్వామిత్ర చౌహాన్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అవార్డు అనంతరం, ప్రతిరోజూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్?తో కలిసి తన 1334వ మొక్కగా మామిడి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు చిన్న వయసులోనే విశేష సేవలు అందిస్తున్న విశ్వామిత్ర చౌహాన్ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా నైనికకు ప్రశంసా పత్రం

**- అభినందించిన పలువురు ప్రముఖులు**




**మన మహతి న్యూస్ భద్రాద్రి** ప్రకృతి పరిరక్షణలో విశేష సేవలందిస్తున్న నైనిక రజువాకు 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రశంసాపత్రం అందజేశారు.సోమవారం ప్రగతి మైదానంలో జరిగిన వేడుకల్లో నైనికకు అభినందనలు తెలిపారు. నైనిక మొక్కలు నాటడం, ప్లాస్టిక్ బాటిళ్ల స్థానంలో స్టీల్ బాటిళ్ల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతూ పర్యావరణ పరిరక్షణలో వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్? కాశయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.







**సంగారెడ్డి, జనవరి 26,మన మహతి న్యూస్:**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని, ఎక్కడా అన్యాయం జరగకుండా సమన్యాయం జరగాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమని అన్నారు.తెలంగాణ సాధన కోసం అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా గుణాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు.మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తూ నట్టేట ముంచుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇవ్వటి కైనా ప్రజల పక్షాన నిలబడి సుపరిపాలన అందించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో ఎచీ+టాం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్?లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మి, వేణుగోపాల స్వామి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు,మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం**

**- ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**



**మహబూబాబాద్ మరిపెడ జనవరి 26(మన మహతి న్యూస్):**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26న మరిపెడ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల అపార త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషితోనే ప్రపంచంలోనే అత్యుత్తమమైన భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మౌలిక సూత్రాలతో భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిరంతరం వర్ధిల్లుతుండటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ, దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ చైతన్య స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మన మహతి న్యూస్ ఖమ్మం** శ్రీ చైతన్య స్కూల్, ఎన్?టిఆర్ సర్కిల్, ఖమ్మం--1 బ్రాంచ్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ రావరి నివేదిత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించడానికి కృషి చేసిన అనేకమంది మహనీయుల సేవలను విద్యార్థులకు వివరించారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు మరియు ప్రసంగాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య ఇన్?స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీజీఎం చేతన్ మా ధూర్, ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్ మరియు ఇతర సిబ్బంది హాజరై వేడుకలను మరింత శోభాయమానంగా నిర్వహించారు.

# రూ. 4 కోట్ల తో సంగారెడ్డి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం లో నూతన భవన నిర్మాణం.

**3.80 కోట్లతో సదాశివపేట పట్టణం లోనూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం.**

**ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి ప్రతిపాదనలు అందించిన జగ్గారెడ్డి.**



సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో నూతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు కానున్నాయి. సదాశివపేట పట్టణం లో ఆర్ అండ్ బి గెస్ట్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుంది. ఆ బిల్డింగ్ స్థానం లో రూ. 3.80 కోట్లతో నాలుగు సూట్ రూం లతో కూడిన నూతన గెస్ట్ హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. సంగారెడ్డి పట్టణం జిల్లా కేంద్రం కావడం తో వివిఐపి, విఐపి ల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఇప్పుడున్న గెస్ట్ హౌజ్ సరిపోవడం లేదు. దీనికి అదనంగా అదే ప్రాంగణం లో నాలుగు సూట్ రూం లతో కూడిన మరో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.4 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. జగ్గారెడ్డి స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి ప్రతిపాదనలు అందించారు. జగ్గారెడ్డి ప్రతిపాదనలు ఆమోదించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి ఉన్నతాధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

# ఐటిడిఏ భద్రాచలంలో ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు

**ఎందరో వీరుల త్యాగఫలం నేటి స్వేచ్ఛకి మూలధనం: ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్**

**మన మహతి న్యూస్ భద్రాచలం**

స్వతంత్ర భారతదేశంలో 1950 జనవరి 26 నుంచి గణతంత్ర దేశంగా రూపుదిద్దుకోవడం ప్రతి ఏటా జనవరి 26న మనం రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవాలని పరిపాటి అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి జాతీయ పతాకం ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాల బాలికల పరేడ్ తిలకించిన అనంతరం ఆయన ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు గురించి ఆయన మాట్లాడారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, అతిదులకు సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులకు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులకు హార్దిక శుభాభినందనలు తెలుపుతూ భారతదేశ సమగ్రతకు సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి అసువులు బాసిన మన జాతిపిత మహాత్మా గాంధీ, దేశ ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వతంత్ర భారతదేశం ఏర్పడిందని,భారత



రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందిచిన రాజ్యాగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిల వడం మనమంతా గర్వించదగ్గ విష యమని అన్నారు. గిరిజన సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నెలకొల్పబడిన భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ గిరిజన ప్రగతికి పెద్దపీట వేసిందని తెలియజేయు టకు సంతోషిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు భద్రాచలం ఐటీడీఏ ద్వారా విజయవంతంగా అమలు చేయడం జరుగుతుంది. గిరిజనులకు విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా మౌలిక వసతులు స్వయం ఉపాధి తదితర రంగాల్లో అనేక అవకాశాలు కల్పించి గిరిజన అభివృద్ధి ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తుందనీ తెలిపారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో అలరించిన 30 శకటాలు

**దిల్లీ** :భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ దిల్లీలోని కర్తవ్య పథ్‌లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు ప్రదర్శించిన 30 శకటాలు అలరించాయి. వీటిలో 4 శకటాలు వందేమాతరం థీమ్‌తో, మరో 7 శకటాలు ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌తో ఆకట్టుకున్నాయి. మిగతా శకటాలను రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదా యాలు,




కళలను అద్దంపట్టేలా, ప్రభుత్వ పథకాల విజయాన్ని చాటిచెప్పేలా కళాత్మకంగా రూపొం దించారు. మొత్తం 30 శకటాల్లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలవి కాగా, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలవి. అన్ని శకటాలు, వాటి థీమ్‌లతో ముడిపడిన సమాచారాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం.పుదుచ్చేరికేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన శకటం అక్కడి సంస్కృతి, సంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని అద్దంపట్టింది. యునెస్కో గుర్తింపు పొందిన ఆరో విల్ టౌన్‌షిప్ నమూనాను ఇందులో హైలైట్ చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా మానవ ఐక్యతను ప్రదర్శించే ప్రతీకగా ఆరో విల్‌ను చూపించారు. 1968 ఫిబ్రవరి 28న శ్రీ అరబిందో ఆధ్యాత్మిక సహకారి అయిన మిర్రా అల్ఫాస్సా ఈ టౌన్‌షిప్‌ను స్థాపించారు. పుదుచ్చేరికి ఖ్యాతిని తెచ్చిన ఎర్రమట్టి కళ, కుండలు, శిల్పాలను శకటంలో చూపించారు.

# భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు అద్దంపట్టేలా రిపబ్లిక్ పరేడ్- ఈసారి హైలెట్స్ ఇవే!

**దిల్లీ** :భారత సైనిక శక్తి చాటేలా, రక్షణలో ఆత్మనిర్భరతకు ప్రతీకగా ఈసారి జరిగిన గణతంత్ర దినోత్సవ కవాతు నిలిచింది. ఇప్పటి వరకు చూసిన రిపబ్లిక్ డే పరేడ్‌లకు భిన్నంగా, 77వ గణతంత్ర దినోత్సవ కవాతు ప్రత్యేకతను సంతరించుకొన్నది. తొలిసారి భారత సైన్యం ప్రవేశపెట్టిన ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రదర్శించిన త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ టేబ్లో ఆపరేషన్ సిందూర్, మొదటిసారిగా ప్రజల ముందుకు వచ్చిన హైపర్‌సోనిక్ గ్లైడ్ మిసైల్ నమూనాలు, ఆటోనమస్ రోబోటిక్ సిస్టమ్స్, స్వార్మ్ డ్రోన్లు ఇలా ఒకటేమిటి ఈ ఏడాది పరేడ్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి.దేశ రక్షణలో భారత్ ఎంత వేగంగా ఆధునికీకరణ దిశగా ముందుకెళ్తుందో, ఆత్మనిర్భర్ భారత్ కల ఎలా నిజమవుతోందో పరేడ్ ఘనంగా చాటిచెప్పింది. సైనిక శక్తి, త్రివిధ దళాల ఐక్యత, సాంస్కృతిక వైభవం ఒకే వేదికపై కలిసిన ఈ వేడుక దేశ ప్రజల్లో నూతనోత్తాజాన్ని నింపింది. దిల్లీలోని కర్తవ్యపథ్ వేదికగా జరిగిన ఈ పరేడ్‌ను కోట్లాది మంది టీవీ, డిజిటల్ వేదికల ద్వారా వీక్షించారు. పరేడ్?కు లెఫ్టినెంట్ జనరల్ భవ్నిష్ కుమార్ నాయకత్వం వహించగా, మేజర్ జనరల్ నవ్రాజ్ ధిల్లన్ రెండో కమాండర్‌గా వ్యవహరించారు. సైనిక బాండ్ల గర్జన, జాతీయ గీతాల నాదం మధ్య ప్రారంభమైన కవాతు దేశభక్తి భావాన్ని ఉప్పొంగించింది. ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్‌ఈ ఏడాది పరేడ్‌లో అత్యంత కీలక ఆకర్షణగా నిలిచింది ఫేజ్‌డ్ బ్యాటిల్ అరే ఫార్మాట్. ఇప్పటివరకు ఎప్పుడూ రిపబ్లిక్ డే వేదికపై చూడని విధంగా యుద్ధ భూమిలో జరిగే ప్రతి దశను వరుసగా చూపించే విధానాన్ని భారత సైన్యం తొలిసారి ప్రవేశపెట్టింది. గూఢచర్యం, శత్రు కదలికల గమనించడం,




రికానిసెన్స్ నుంచి మొదలై, ప్రధాన దాడి, రక్షణ చర్యలు, మద్దతు వ్యవస్థల వరకూ యుద్ధ క్రమాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆధునిక యుద్ధానికి భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్న సందేశం ఈ ఫార్మాట్ ద్వారా దేశానికి స్పష్టంగా వెళ్లింది.భైరవ్ కమాండోలు- రోబోటిక్ డాగ్స్‌భైజ్డ్ బ్యాటిల్ అరేలో భాగంగా భైరవ్ లైట్ కమాండో బటాలియన్ తొలిసారి పరేడ్‌లో పాల్గొంది. వీరితో పాటు స్పెషల్ ఫోర్సెస్ వాహనాలు, రోబోటిక్ డాగ్స్, అన్?మ్యాన్డ్ గ్రౌండ్ వెహికల్స్ ప్రజలను ఆశ్చర్యపరిచాయి. నిగ్రహ, భైరవ్, భువిరక్ష, కృష్ణ వంటి ఆటోనమస్ సిస్టమ్స్ తొలిసారి ప్రజల ముందుకు రావడం ప్రత్యేకంగా నిలిచింది. యుద్ధ రంగంలో మానవ జోక్యం తగ్గించి, టెక్నాలజీ కీలక పాత్ర పోషించ చూపించాయి. తొలిసారి డ్రోన్ శక్తి మహాప్రదర్శ నస్వార్మ్ డ్రోన్లు, టెథర్డ్ డ్రోన్లు, హైబ్రిడ్ యూఏవీలు, లోయిటరింగ్ మునిషన్స్ డ్రోన్ శక్తిని ఈ స్థాయిలో ఒకేసారి ప్రజల ముందు ప్రదర్శిం చడం ఇదే తొలిసారి. హారోప్, మినీ హార్పీ, స్కై స్ట్రైకర్, పీస్ కీపర్ వంటి లోయిటరి ంగ్ ఆయుధాలు యుద్ధ రంగంలో గేమ్ ఛేంజర్‌గా మారుతు న్నాయన్న విషయాన్ని ఈ ప్రదర్శన తెలియజేసింది. మొత్తానికి,

# శశిధరూర్‌తో సీపీఎం మంతనాలు

**తిరువనంతపురం:** కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశిథూరూర్ రాజకీయ భవిష్యత్తుపై కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. బీజేపీకి దగ్గరవు తున్నారంటూ సొంత పార్టీ వర్గాల నుంచే ఆయన విమర్శలను ఎదుర్కొం టున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనను దూరంగా పెడుతోందనే అసంతృప్తితో శశథరూర్ ఉన్నారనే ఉహాగానాలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికలు



దగ్గరపడుతుండటంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకుంటున్నాయి. తాజాగా శశిథరూర్‌తో అధికార వామపక్ష కూటమి చర్చలు జరిపిందనే ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై వ్యాఖ్యానించేందుకు శిశథూర్ నిరాకరించారు.శశిథరూర్ ప్రస్తుతం లిటరరీ ఫెస్టివల్ కోసం దుబాయ్‌లో ఉన్నారు. సీపీఎం నేతలను కలుకున్నట్టు వస్తున్న వార్తలపై మీడియా ఈ సందర్భంగా ఆయనను ప్రశ్నించగా ఆయన సూటి సమాధానం దాటవేశారు. దూబాయ్‌కి విమానంలో వెళు తుండగా తాను ఈ వార్తలను చూశానని, ఇలాంటి అంశాలపై విదేశాల్లో ఉన్నప్పుడు మాట్లాడటం సరికాదని ఆయన జవాబిచ్చారు.కొచ్చిలో ఇటీవల జరిగిన పార్టీ కార్యక్రమంలో రాహుల్ గాంధీ తనను ఏమాత్రం గుర్తించలేదని, పార్టీ నేతలు కూడా తనను పట్టించుకోవడం లేదని శశిథరూర్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నారు. 18 ఏళ్లుగా పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్నానని, పార్లమెంటులో తాను ఏరోజూ పార్టీ విధానాలతో విభేదించలేదని చెబుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే పార్టీతో తనకు అభిప్రాయ బేధాలు ఉన్నాయని, అందుకు తాను కట్టుబడి ఉన్నానని ఇటీవల తెలిపారు.వస్తానంటే స్వాగతిస్తాం: ఎల్డీఎఫ్కాగా, శశిథరూర్‌తో తమ పార్టీ చర్చలు జరిపినట్టు వస్తున్న ఊహాగానాలను ఎల్డీఎఫ్ కన్వీనర్ టీపీ రామకృష్ణన్ తోసిపుచ్చారు. అయితే లెఫ్ట్ ఫ్రంట్ విధానాలకు కట్టుబడే వ్యక్తులు, గ్రూపులు, పార్టీలను తమతో కలుపుకుని వెళ్లేందుకు తాము సిద్ధమేనని చెప్పారు.

# రిపబ్లిక్ డే వేళ 10,000 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం- పోలీసుల హై అలర్ట్

**రాజస్థాన్:** గణతంత్ర దినోత్సం వేళ రాజస్థాన్‌లో భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాగౌర్ జిల్లాలోని హర్సౌర్ గ్రామంలో ఆదివారం రాత్రి దాదాపు పదివేల కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటితోపాటు డిటోనేటర్లు ఫ్యూజ్ వైర్లను కూడా సీజ్ చేశారు.భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. 187 బస్తాల్లో 9,550 కేజీల అమ్మోనియం నైట్రేట్?ను గుర్తించి సీజ్? చేశారు. దీంతో పాటు 9 కార్టన్ల డిటోనేటర్లు, 12 కార్టన్లు, 15 ప్యాకెట్ల నీలిరంగు ఫ్యూజ్ వైర్, ఐదు ప్యాకెట్ల ఎరుపు రంగు ఫ్యూజ్ వైర్?లు సీజ్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో సులేమాన్ ఖాన్ అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.గతకొన్ని రోజులుగా జిల్లాలో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు కొనుగోలు చేయడం, అమ్మడం, నిల్వ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి తమకు సమాచారం వచ్చిందని నాగౌర్ ఎస్?పీ మృదల్ కచావా తెలిపారు. 'హార్సౌర్? ప్రాంతంలో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు ఉన్నట్లు సమాచారం రావడంతో ఆదివారం ఆపరేషన్?ను నిర్వహించాం. అదనపు పోలీస్ సూపరిటెండెంట్ పర్యవేక్షలో ప్లాన్ ప్రకారం ఆ స్థావరంపై దాడి చేశాం. నిందితుడు సులేమాన్‌ను అరెస్ట్ చేశాం. మొత్తం 10,000 కిలోగ్రాముల అమ్మోనియం నైట్రేట్‌ను స్వాధీనం చేసుకున్నాం. పెద్ద మొత్తంలో డిటోనేటర్లు, డిటోనేటింగ్ వైర్, మైనింగ్ సంబంధిత బ్లాస్టింగ్‌కు ఉపయోగించే ఇతర పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం' అని ఎస్పీ మృదల్ కచావా తెలిపారు.నిందితుడిపై గతంలో 3 క్రిమినల్ కేసులునిందితుడు



సులేమాన్ ఖాన్‌పై గతంలో మూడు క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడిని విచారిస్తు న్నట్లు చెప్పారు. ఆ పేలుడు పదార్థాలను ఎక్కడినుంచి సేకరిం చారు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వినియోగించాల నుకునా రా తదితర వివరాలను రాబట్టే దిశగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. గణతంత్ర దినోత్సం ముందు భారీగా పేలుడు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది.నూతన సంవత్సరం సమయంలోనూరాజస్థాన్‌లో నూతన సంవత్సరం వేళ కూడా పెద్దఎత్తున పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. ఓ కారులో 150కిలోల అమ్మోనియం నైట్రేట్ ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ కారులో నిందితుడు పేలుడు పదార్థాలు తరలిస్తున్నట్లు టోంక్ జిల్లా పోలీసులకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ క్రమంలోనే బరోని పోలీస్ స్టేషన పరిధిలో ఓ అనుమానాస్పద కారులో తనిఖీలు నిర్వహించారు. వాహనంలో యూరియా సంచుల్లో 150 కిలోల అమ్మోనియం నైట్రేట్ నింపి ఉంచినట్లు గుర్తించారు. అదేవిధంగా 200 కాట్రిడ్జ్‌లు, ఆరు కట్టల (1,100 మీటర్లు) సేఫ్టీ ఫ్యూజ్ వైర్ స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేశారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారిని బూందీ జిల్లాకు చెందిన సురేంద్ర పట్వా, సురేంద్ర మోచీలుగా గుర్తించారు. ఈ పేలుడు పదార్థాలను బూందీ నుంచి టోంక్?కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.దిల్లీలో పేలుడు ఘటనలోనూ అమ్మోనియం నైట్రేట్‌గతేడాది దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన దిల్లీలో ఎర్రకోట పేలుడు ఘటనలో కూడా అమ్మోనియం నైట్రేట్‌ను ఉపయోగించారు. ఆ పేలుడులో రెండు కిలోల అమ్మోనియం నైట్రేట్‌తో పాటు పెట్రోలియం, ఇతర పదార్థాలు వాడినట్లు తెలిసింది. ఆ ఘటన తర్వాత జమ్ముకశ్మీర్, హరియాణ, ఉత్తర్‌ప్రదేశ్, దిల్లీలో కేంద్ర ఏజెన్సీలు చేపట్టిన ఆపరేషన్?లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ లాంటి పేలుడు పదార్థాలను సుమారు 2,900 కిలోల దాకా స్వాధీనం చేసుకున్నారు. ఇక రాజస్థాన్‌లో దొరికిన పేలుడు పదార్థాలు కూడా అమ్మోనియం నైట్రేట్ కావడంతో ఆందోళన కలిగిస్తోంది. పేలుడు పదార్థాలతో భారీ సంఖ్యలో డిటోనేటర్లు, ఫ్యూజ్ వైర్లను కూడా ఉన్నాయి.

# రిపబ్లిక్ డే వేడుకల్లో గుండెపోటుతో ఎస్ఐ కన్నుమూత

**ఉస్మానాబాద్:** మహారాష్ట్రలోని ధరాశివ్ జిల్లాలో రిపబ్లిక్ వేడుకల సందర్భంగా సోమవారంనాడు విషాద ఘటన చోటుచేసుకుంది. జెండా ఆవిష్కరణ జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ జాదవ్ గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూ లారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సిబ్బంది ఆయనను ఆసుపత్రికి తరలిస్తుం డగా కన్నుమూశారు. ఈ



ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ధరాశివ్ జిల్లా ఉమర్గా టౌన్‌లో గణతంత్ర వేడుకలు జరుగుతుండగా మోహన్ జాదవ్ గుండెపోటుతో కన్నుమూసినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. జాతీయపతాకానికి అధికారులు, సిబ్బందితో కలిసి వందనం చేస్తుండగా అకస్మాత్తుగా ఆయన గుండెపోటుతో వెనక్కి పడిపోయారని, దీంతో తలకు తీవ్రగాయమైందని తెలిపింది. వెంటనే సిబ్బంది ఆయనను ఉమర్గాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని పేర్కొంది. గుండెపోటుతో ఆయన మరణించినట్టు ప్రాథమిక సమాచారంలో వెల్లడైనప్పటికీ మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# హలో కిడ్స్ కిండర్ కేర్ ప్రీ స్కూల్ లో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి,జనవరి 26, మన మహతి న్యూస్:**

సంగారెడ్డి, గీతానగర్ హలో కిడ్స్ కిండర్ కేర్ ప్రీ స్కూల్ లో 77వ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం, చిన్నారులు కలిసి ఎంతో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ భారతమాత ఆంగ్లేయుల ధ్యాస శుంకలాలను ఆగస్టు 15న స్వతంత్ర ఊపిరి పీల్చుకుంటే, జనవరి 26న తన రాజ్యాంగాన్ని రూపొందించుకుందని తెలిపారు. ఎంతోమంది త్యాగదనుల పోరాట ఫలితంగా సాధించుకున్న తరుణంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని సూచించారు. దేశభక్తి నృత్యాలతో, గేయాలతో ఆడి, పాడి చిన్నారులు అలరించారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో.. ఎయిర్‌ఫోర్స్ 'సిందూర్ ఫార్మేషన్

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌లో భారత వైమానిక దళం తన సత్తా చాటింది. ఈ నేపథ్యంలో రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా మరోసారి తన శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించింది. రఫేల్, మిగ్-29, ఎస్‌యూ-30 యుద్ధ విమానాలు 'ఆపరేషన్ సిందూర్ ఫార్మేషన్‌తో ఆకట్టుకున్నాయి. వైమానిక విన్యాసాల్లో 16 యుద్ధ విమానాలు, నాలుగు రవాణా విమానాలు, తొమ్మిది హెలికాప్టర్లు పాల్గొన్నాయి. వీటిలో రఫేల్, ఎస్‌యూ-30 ఎంకేఐ, మిగ్-29, జాగ్వార్ విమానాలు ప్రత్యేక విన్యాసాలు నిర్వహించాయి. వ్యూహాత్మక సీ-130, సి-295, భారత నావికాదళానికి చెందిన పీ-8ఐ యుద్ధ విమానాలు కూడా తమ శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించాయి.కాగా, రిపబ్లిక్ డే ఎయిర్ షోలో అర్జున్, వజ్రాంగ్, వరుణ్, విజయ్ ఫార్మేషన్లతో యుద్ధ విమానాలు ఆకట్టుకున్నాయి. రెండు రఫేల్ జెట్‌లు, రెండు మిగ్-29లు, రెండు ఎస్‌యూ-30లు, ఒక జాగ్వార్ విమానంతో కూడిన 'స్పియర్‌హెడ్' ఫార్మేషన్ ప్రత్యేకత చాటుకున్నది. ఆపరేషన్? సిందూర్? ఫార్మేషన్‌కు ఇది ప్రతీకగా నిలిచింది. విక్, త్రిశూల్, వెర్టికల్ చార్లీ వంటి విన్యాసాలను కూడా చేశాయి. ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ 'ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రత్యేకంగా ప్రదర్శించింది.మరోవైపు వైమానిక దళ బృందం కవాతు కూడా ఎంతో ఆకట్టుకున్నది. నలుగురు అధికారులు, 144 మంది వైమానికులు పాల్గొన్నారు. స్క్వాడ్రన్ లీడర్ జగదీష్ కుమార్ ఈ బృందానికి కమాండర్‌గా వ్యవహరించారు. స్క్వాడ్రన్ లీడర్ నికితా చౌదరి, ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రఖర్ చంద్రకర్, ఫ్లైట్ లెఫ్టినెంట్ దినేష్ కూడా పరేడ్‌లో పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com